**21/06/2025 14th Graduation day**

# మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా 14వ స్నాతకోత్సవం... పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి









**మేడ్చల్, జూన్ 21. (ప్రజా మలుపు) :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ ప్రాంత పరిధిలోని మల్లా రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) తన 14వ స్నాతకోత్సవాన్ని శనివారం క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణములో జరిగిన 14వ గ్రాడ్యుయేషన్ డే వేడుకకు కళాశాల వ్యవస్థాపక చైర్మన్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి, మ్యానేజింగ్ డైరెక్టర్ అతిథిగా షాలిని మహేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. మాధవీలత డిపార్ట్‌మెంట్ ప్లేస్ మెంట్ అధికారులు, హెచ్ఓడీ, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. మాధవీలత ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టాలు పొందిన విద్యార్థులను అభినందించారు. విద్యా విధానం విద్యార్థి సాధించిన మార్కుల ఆధారంగా ఉండకూడదని అది ఇన్నోవేషన్ ఎంప్లాయ్‌మెంట్‌తో పాటు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధారితంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను ఉపయోగించుకుని అత్యున్నత మైలురాయిని చేరుకోవాలని అకాంక్షించారు. గౌరవ అతిథి షాలిని మాట్లాడుతూ గ్రాడ్యుయేట్‌లను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో అభ్యసనం నిరంతర ప్రక్రియఅని అన్నారు. మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (అటానమస్) కళాశాల విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తోందని యువ మహిళా గ్రాడ్యుయేట్‌లను సమాజానికి అవసరమగు రీతిలో రూపొందించడంలో పూర్తిగా సహాయపడుతుందని వివరించారు. కళాశాల వ్యవస్థాపక చైర్మన్ మల్లా రెడ్డి మాట్లాడూతూ భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉందని అయితే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను భారతదేశం చూపుతోందన్నారు. ప్రపంచంలోని చాలా కీలకమైన పదవులు భారతీయులే నిర్వహిస్తున్నారని కృషి, అంకితభావం, నైపుణ్యాలు పని పట్ల నిబద్ధత కారణంగా ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో మహిళలే కీలకంగా వ్యవహరించాలని కళాశాల కార్యదర్శి మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళలు సమగ్ర వికాసానికి, అన్ని రంగాలలో ముందు వుండాలని అన్నారు. శిక్షణ, ప్లేస్‌మెంట్ అధికారి బి.వి.ఎస్.పి. పవన్ కుమార్ ముఖ్యఅతిథి నుండి డిగ్రీ సర్టిఫికెట్లు అందుకున్న ప్రతి విభాగంలో టాపర్ల పేర్లను చదివి వినిపించారు. అనంతరం ప్రతి విభాగాధిపతి తమ తమ డిపార్ట్‌మెంట్‌ల గ్రాడ్యుయేండ్ల పేర్లను ప్రముఖులచే పట్టా సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు.తమ వార్డులను ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దినందుకు తల్లిదండ్రులు అధ్యాపకులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రప్రభ

# మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్(అటానమస్) 14వ గ్రాడ్యుయేషన్ డే



మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఫర్ ఉమెన్ 14వ గ్రాడ్యుయేషన్ డేలో మాట్లాడుతున్న సీహెచ్ మల్లారెడ్డి



14వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి హాజరైన గ్రాడ్యుయేట్లు

వేడ్చల్, జూన్ 21 (ఆంధ్రప్రభ) : మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (అటానమస్) 14వ గ్రాడ్యుయేషన్ డేని శనివారం 21 జూన్ 2025 వారు రోజున క్యాంపస్‌లో జరుపుకున్నారు. కళాశాల ఆవరణలో జరిగిన 14వ గ్రాడ్యుయేషన్ డే వేడుకకు కళాశాల వ్యవస్థాపక చైర్మన్ చామకూర మల్లారెడ్డి, గౌరవ అతిథిగా శాలిని మేడం, సిహెచ్ మహేందర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఆర్.జి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై మాధవి లత, డీన్స్‌ప్లేస్‌మెంట్ అధికారులు డిపార్ట్మెంట్ హెచ్.వో.డిలతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి.మాధవిలత మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లను అభినందించారు. విద్యా విధానం విద్యార్థి సాధించిన మార్పుల ఆధారంగా ఉండకూడదని ఇన్నోవేషన్ లేదా ఎంప్లాయ్‌మెంట్ తో పాటు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఆధారితంగా ఉండాలని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆమె విద్యార్థులు తమ జ్ఞానాన్ని నైపుణ్యాలను ఉపయోగించుకొని అత్యున్నత మైలురాయిని చేరుకోవాలని సూచించారు. అనంతరం శాలిని మేడం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి అంకితభావంతో అభ్యాసనం నిరంతర ప్రక్రియనని ప్రసంగించారు. మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్(అటానమస్) కళాశాల విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తుందని యువ మహిళా గ్రాడ్యుయేట్లను సమాజానికి రూపొందించడంలో సహాయపడుతుందని ఆమె తెలియజేశారు. కళాశాల వ్యవస్థాపక చైర్మన్ చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ భారతదేశం 145 కోట్ల జనాభాతో కలిగి ఉందని అయితే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను భారతదేశం చూపుతోందని ఆయన వెల్లడించారు. ప్రపంచంలోనే చాలా కీలకమైన పదవులు భారతీయులే పొందారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సిహెచ్. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కృషి అంకితాభావం నైపుణ్యాల పని పట్ల నిబద్ధత కారణంగా ఇది సాధ్యమైందని సమాజ నిర్మాణంలో మహిళల కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. నేటి సమాజంలో మహిళలు సమగ్ర వికాసానికి అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు. శిక్షణ లేదా ప్లేస్ మెంట్ అధికారి బి.బి.ఎస్.పి పవన్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ సర్టిఫికెట్లు అందుక ున్న ప్రతి విభాగంలో టాపర్ల పేర్లను చదివి వినిపించారు. అనంతరం ప్రతి విభాగాధిపతి తమ డిపార్ట్మెంట్ల గ్రాడ్యుయేట్ల పేర్లను ప్రముఖులచే పట్టా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.తమ వార్డులను ప్రొఫెషనల్ గా తీర్చిదిద్దినందుకు తల్లి తండ్రులు అధ్యాపకులకు యాజమాన్యానికి సంతోషకరమైన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

22/06/2025 | Rangareddy | Page : 4
Source : https://epaper.prabhanews.com

# ఘనంగా మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే



మన తెలంగాణ/మేడ్చల్ : గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడ లో గల మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (అటానమస్) లో 14వ గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వ హించారు. కళాశాల ఆవరణములో జరిగిన 14వ గ్రాడ్యుయేషన్ డే వేడుక కు కళాశాల వ్యవస్థాపక చైర్మన్ మల్లా రెడ్డి, కళాశాల యాజమాన్య సభ్యురాలు షాలిని, ఎంఆర్‌జిఐ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మాధవీలత పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మాధవీలత అధ్యక్షోపన్యాసం చేస్తూ గ్రాడ్యుయేట్‌లను అభినందించారు. విద్యా విధానం విద్యార్థి సాధించిన మార్కుల ఆధారంగా ఉండకూడదని ఇన్నోవేషన్, ఎంప్లాయ్‌మెంట్‌తో పాటు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధారితంగా ఉండాలని తెలిపారు. తన ప్రసంగంలో ఆమె విద్యార్థులు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను ఉపయోగించు కుని అత్యున్నత మైలురాయిని చేరుకోవాలని ఆమె సూచించారు. గౌరవ అతిథి షాలిని ప్రసంగిస్తూ గ్రాడ్యు యేట్‌లను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి, అంకితభా వంతో అభ్యసనం నిరంతర ప్రక్రియ అని సూచించారు. మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (అ టానమస్) కళాశాల విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తోంది. యువ మహిళా గ్రాడ్యుయేట్‌లను సమాజానికి అందించడంలో సహాయపడుతుందని అన్నారు. కళాశాల వ్యవస్థాపక చైర్మన్ మల్లా రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం 145 కోట్ల జనాభాతో ఉందని అయితే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభి వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను భారతదేశం చూపుతోందని అన్నారు. ప్రపంచంలోని చాలా కీలకమైన పదవులలో భారతీయులే, కృషి, అంకితభావం, నైపుణ్యాలు పని పట్ల నిబద్ధత కారణంగా ఇది సాధ్యమైం దని అన్నారు. సమాజ నిర్మాణం లో మహిళాలే కీలకంగా వ్యవహరించాలని కళాశాల కార్యదర్శి మహేం దర్ రెడ్డి గారు అన్నారు. మహిళలు సమగ్ర వికాసానికి, అన్ని రంగాలలో మహిళలు ముందు వుండాలని తెలిపారు. గ్రాడ్యుయేట్లకు సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు. తమ వార్డులను ప్రొఫషనల్‌గా తీర్చిదిద్దినం దుకు తల్లిదండ్రులు అధ్యాపకులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పలు దేశాల్లోని కీలక పదవుల్లో భారతీయులే



విద్యార్థినులతో ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, న్యూస్‌టుడే:** చాలా దేశాల్లో కీలకమైన పదవుల్లో భారతీయులే ఉన్నారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 14వ స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పట్టాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ వై. మాధవీలత, షాలినిరెడ్డి తదితరులు ఉన్నారు.